సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
మంగళవారం 23 జూలై 2024
పేజీలు : 11

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

★ వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ ★ ప్రజావాణిలో 178 దరఖాస్తులు స్వీకరణ..



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై22): జిల్లాలో పనిచేసే ప్రతి జిల్లా అధికారి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని, మీ పరిధిలో ఉండే మండలాల్లో పర్యటించి ఎవి పనులు జరుగుతున్నాయి, ఇంకా జరగాలసిన పనులు తెలుసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలన్నారు. మిగతా 3లో

# సీఎం ఇలాకాలో బ్యాంకర్ల నిర్లక్ష్యం..!

▶▶ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీకి దూరం ▶▶ వ్యవసాయ అధికారుల లిస్టులో లేని పేర్లు..అయోమయంలో బాధిత రైతులు



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 22): సీఎం ఇలాకా కొడంగల్ నియోజకవర్గంలో బ్యాంకర్ల నిర్లక్ష్యంతో ఇద్దరు రైతులు పంట రుణమాఫీకి దూరమయ్యారు. బాధిత రైతులు తెలిపిన వివరాల మేరకు...కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన ఎరుకలి మల్లమ్మ, ఎరుకలి ఆశన్నలు ఇద్దరు భార్యాభర్తలు. వీరిద్దరు హస్నాబాద్ ఎస్బీ బ్యాంకులు తీసుకున్న రుణాన్ని 23.7.2020లో రెన్యూవల్ చేయడంతో కొత్తగా ఎరుకలి మల్లమ్మకు ఖాతా నెంబరు.521852380లో రూ.25వేలు, ఎరుకలి ఆశన్నకు ఖాతా నెంబరు.52185238038లో రూ.56500 పంట రుణాలను బ్యాంకు అధికారులు అందించారు. మల్లమ్మ మరణించినా ఆమె పేరుపై రుణం మాత్రం అలాగే ఉంది. ఇటీవలే ప్రభుత్వం రూ.1లక్ష లోపు రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో బాధితుల రుణాలు రూ.1లక్షలోపు ఉండటంతో మాఫీ అయిందని భావించారు. రెండు, మూడు రోజులు వేచి చూశారు. సంబంధిత ఫోన్‌కు మాఫీ అయినట్లు మెసెజ్ రాకపోవడంతో వారి కుమారుడు సోమవారం సంబంధిత బ్యాంకుకు వెళ్లి వివరాలు తెలుసుకున్నాడు. మీ రుణాలు మాఫీ కాలేదని చెప్పడంతో ఆందోళన చెందారు. దీంతో వ్యవసాయ శాఖ అధికారుల దగ్గరికి వెళ్లి అడగగా అక్కడ కూడా ఇద్దరికి సంబంధించిన రుణాల వివరాలు తెలియలేదు. వ్యవసాయ శాఖ అధికారులు వెబ్‌సైట్‌లో నో డాటా ఫౌండ్ అని రావడంతో వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకర్లు పంపిన లిస్టును పరిశీలించారు. ఆ లిస్టులో కూడా పేరు లేకపోవడంతో బాధిత రైతులు



కంగుతిన్నారు. తీరా చూస్తే బ్యాంకర్ల నుంచి ఈ ఇద్దరి రైతుల పేర్లు రాలేవని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. దీంతో బాధిత రైతులు ఆందోళన చెందుతూ తమకు న్యాయం చేయాలని కోరారు.

**మాకు సంబంధం లేదన్న బ్యాంకు మేనేజర్**

రుణాలు మాఫీ కాలేదని హస్నాబాద్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌ను సంప్రదించగా ఇందులో మాకు ఎలాంటి సంబంధం ఉండదని, హైదరాబాద్‌లో ఉన్న మా ప్రధాన బ్యాంకు కార్యాలయం నుంచి పేర్లు పంపుతారని, అక్కడ తప్పిదం జరిగిందేమోనని, ఇక్కడ సమాచారం ఉండదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని బాధిత రైతు వాపోయాడు.

**మా భార్యాభర్తల రుణమాఫీ చేయాలి**

**ఎరుకలి పెద్ద ఆశన్న, బాధిత రైతు, హస్నాబాద్**



పంట రుణాల మాఫీలో ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించి మాకు అన్యాయం చేయడం సరైంది కాదు. మా ఇద్దరివి కలిపి రూ.1లక్షలోపు రుణాలు ఉన్నాయి. వడ్డీలతో కలిపి లక్ష రూపాయలు దాటినా ఒక్కొక్కరికి లక్ష రూపాయలు దాటలే. వ్యవసాయ అధికారులను అడిగితే బ్యాంకు అధికారులు పేర్లు రుణమాఫీకి పంపించలేదంటున్నారు. బ్యాంకులో అడిగితే మాకు సంబంధం లేదంటున్నారు. రుణమాఫీకి అర్హులైన తమ రుణాలను మాఫీ చేయాలి.

## అధికారులు ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో అధ్వాన్నంగా మారిన బీజేఎంసీ హిమగిరినగర్ కాలనీ రోడ్లు

▶▶ అధ్వాన్నంగా మారిన రోడ్లు ▶▶ కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా వైనం ▶▶ డ్రైనేజీ పనులే శాపంగా మారాయా..?



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : చినుకు పడితే చిత్తడిగా మారి ప్రయాణాలకు ఇబ్బందిగా హిమగిరినగర్ కాలనీ రోడ్లు మారుతున్నాయి. ఈ విషయాన్ని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా కనీసం క ంటి తుడుపు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిమగిరినగర్ కాలనీలో గత తొమ్మిది నెలల క్రితం డ్రైనేజీ పైపులైన్ల నిమిత్తం నాలుగు వీధుల్లో రోడ్లను తొవ్వి డ్రైనేజీ పనులను చేపట్టారు. అప్పటి నుంచి రోడ్లు తవ్వడం కారణంగా కాలనీలలోని నివాసాల్లోకి రాకపోకలు సాగించడానికి నానా అవస్థలు పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా స్థానికంగా డ్రైనేజీ పనులు చేపట్టామని, ఇప్పట్లో రోడ్లకు నిధులు కేటాయించలేమని తెలిపారని వెల్లడించారు. దీంతో కాలనీవాసులు ఏం చేయాలో దిక్కు తోచక వర్షం పడినప్పుడల్లా ద్విచక్ర వాహనాలపై, నడుస్తూ వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అడుగు తీసి అడుగు వేయాలక ప్రమాదాలు ఎదురవుతున్నట్లు వివరించారు. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న అన్న చందంగా తమ కాలనీ రోడ్ల పరిస్థితి నెలకొంద న్నారు. ఇప్పటికైనా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ స్పందించి కనీస మరమ్మతులు అయిన చేయించాలని స్థానికులు కోరారు.

## పట్టణ నడిబొడ్డున శిథిలావస్థకు చేరిన బిసి బాలుర వసతిగృహం

▶▶ కోట్ల రూపాయల ప్రభుత్వ స్థలం, భవనాన్ని పట్టించుకునేవారు లేక మూగజీవాలు, అసాంఘీక కార్యక్రమాలకు నిలయంగా మారిన తీరు ▶▶ స్థానికంగా ప్రభుత్వ స్థలం లేదంటూ షాబాద్‌కు తరలించిన మహత్మాజ్యోతిబాపూలే విద్యాలయం ▶▶ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన బిసి బాలుర వసతిగృహ స్థలాన్ని ప్రభుత్వ ఆవసరాలకు వినియోగించాలంటున్న స్థానికులు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 22): ఆమనగల్లు పట్టణ నడిబొడ్డున, పోలీస్‌స్టేషన్ వెనుక కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రభుత్వ బిసి బాలుర వసతిగృహం గత కొన్ని యేండ్ల కాలంగా పట్టించుకునేవారు లేక శిథిలావస్థకు చేరింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఈ వసతి గృహానికి మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తెస్తామన్న అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ పలుమార్లు ప్రకటించినప్పటికి నేటికి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పట్టించుకునేవారు కరువై నిరూపయోగంగా మారింది. దీంతో ఈ భవన ఆవరణ అంతా ఇప్పటికే చెత్తా చెదారంతో పేరుకుపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండగా మూగ జీవాలు, అసాంఘీక మిగతా 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి

▶▶ ఎన్నికల్లో రైతుల రుణమాఫీని నిలబెట్టుకునమ్ : మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

▶▶ రైతుల కోసం నిరంతరం కృషి : కోదండ రెడ్డి ▶▶ యాచారంలో రుణమాఫీ అభినందన సభ విజయవంతం



యాచారం మేజర్ న్యూస్ ( జులై 22): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం, ప్రతి ఒక్క రైతుకు లక్ష రుణమాఫీ చేయడం రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కోదండ రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో డి ఎస్ ఆర్ గార్డెన్ లో రుణమాఫీ అభినందన సభ ను కోదండ రెడ్డి అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతులతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ బాబ్ జగ్జీవన్ రావులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు రైతులకు రుణమాఫీ చేయకపోవడం , రైతులు అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని అన్నారు. రైతులకు రుణమాఫీ మూడు విడతలుగా ఇచ్చిన మాట ప్రకారం చేస్తుందన్నారు. ప్రత్యక్ష పార్టీలు రైతులకు మేలు చేస్తే ఓర్వలేని పరిస్థితిలో ఉన్నాయని ఆయన విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలో ధరణి వల్ల ఎంతో మంది రైతులు నష్టపోయారు. ధరణి మారితే గాని భూ సమస్యలు పరిష్కారం కావు అని నిర్ధారించారు. కోదండ రెడ్డి ఆధ్వర్యంలో యాచారం మండలం పైలెట్ ప్రోగ్రామ్ని ఏర్పాటు చేశారు. భూ హక్కులని కాపాడాలని సూచించారు. ధరణి లో 124 సమస్యలను గుర్తించారు. యాచారంలో 2500 భూ సమస్యల దరఖాస్తులు వచ్చాయి. అందులో కొంతమేరకు భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. భూ సమస్యల కోసం కొత్త చట్టం అమలు చేయాలని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. భూమి తన స్వాధీనంలో కాకుండా, రికార్డులలో, పట్టా పాసు బుక్కు ఉంటేనే రైతు ది భూములు ఉన్నట్టు, లేకపోతే లేనట్టు, కాంగ్రెస్ పార్టీ భూ సమస్యల కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకుంటుందని నేతలు హామీ ఇచ్చారు. ఉపాధి హామీ పథకం రైతులకు అనుసంధానం చేయాలని రైతులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ మామ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్, రెడ్డి వెంకట్ రెడ్డి, ఫార్మాసిటీ ఉద్యమ అధ్యక్షుడు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ నడిబొడ్డున శిథిలావస్థకు చేరిన బిసి బాలుర వసతిగృహం

**మొదటిపేజీ తరువాయి...** కార్యక్రమాలకు అడ్డాగా తయారైనట్లు స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. నాలుగు మండలాల కూడలిగా వుండి దశాబ్దాల కాలంగా బడుగు, బలహీనవర్గాల విద్యార్థులకు నీడనిచ్చి వారి ఉన్నత విద్యలకు దోహదం చేసిన ఈ వసతిగృహాన్ని విద్యార్థులు సరిపడ లేరన్న సాకుతో 2018వ యేటా ప్రభుత్వం ఈ వసతిగృహాన్ని ఎత్తివేసింది. స్థానిక రాజకీయపార్టీల నాయకులు, బిసి సంఘాలు సైతం శిధిలావస్థకు చేరిన ఈ వసతిగృహం గురించి పట్టించుకోకపోవడం శోచనీయం. కాగా ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు అనువైన స్థలాలు, భవనాలు లేక ఇప్పటికి వ్యవసాయశాఖ, సింగిల్‌విండో, ఎక్సైజ్‌శాఖ కార్యాలయాలతో పాటు కోర్టు సైతం అరకొర వసతులతో కూడిన ఇరుకైన భవనాల్లో కొనసాగుతున్నాయి. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన మహాత్మాజ్యోతిబాపూలె బాలికల విద్యాలయం స్థానికంగా భవనాలు అందుబాటులో లేకపోవడంతో రంగారెడ్డి షాబాద్‌కు తరలించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పట్టణ పడిబొడ్డున శిథిలావస్థలో ఉన్న బిసి బాలుర వసతిగృహాన్ని కూల్చి ఆ స్థలంలో ప్రభుత్వం బిసి గురుకుల పాఠశాలను నిర్మించాలని స్థానిక విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు. విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రకటిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపి శిధిలావస్థకు చేరిన భవన స్థానంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగపడేలా నూతన కార్యాలయాలను ఏర్పాటుచేసేలా చూడాలని నాలుగు మండలాల ప్రజలు కోరుతున్నారు.

# ఎస్ఐని కలిసిన డీఎస్పీ నేతలు



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (జులై 22): చౌదరిగూడ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విజయకుమార్‌ని డీఎస్పీ(ధర్మ సమాజ్ పార్టీ) నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు భిక్షపతి ఆధ్వర్యంలో ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఎస్ఐ సక్రియానాయక్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణకోసం పూర్తిస్థాయిలో కృషి చేయాలని ఎస్ఐని కోరగా రాజకీయపార్టీల నేతలు, ప్రజలు సైతం పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

▶▶ తంబు పెట్టే విధానాన్ని రద్దు చేయాలి ఏఐటియుసి ▶▶ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్

మొయినాబాద్ మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల కు పెన్షన్స్ సౌకర్యం కల్పించి తంబు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 26న చేపట్టబోయే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు సోమవారం నాడు అజీజ్ నగర్ మొయినాబాదులలో భవన నిర్మాణ కార్మికుల సభలు జరిగాయి ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ

తంబు విధానం వల్ల కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు తక్షణమే తంబు విధానాన్ని రద్దు చేయాలని వయోపరిమితి చెందిన వారందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల శ్రమతో సెస్ ద్వారా వేలకోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేబర్ అడ్డా అలా దగ్గర షెడ్డు నిర్మాణం చేసి మంచినీళ్లు వసతి మధ్యాహ్నం భోజన వసతి కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు ఇతర ప్రాంతాల నుండి వలస వచ్చి ఇక్కడ పనిచేస్తున్నారు అని వారందరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని లేబర్



అధికారులను సూచించారు కార్మికులకు అన్యాయం జరిగితే ఏఐటియుసి సంఘం చూస్తూ ఊరుకోదని పోరాటాల ద్వారా సమస్యను పరిష్కారం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మల్లేష్ మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటియుసి నాయకుడు ప్రభాకర్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

# నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసిన నిందితుల అరెస్ట్

★ వివరాలు వెల్లడించిన సీఐ బాబ్యా నాయక్



మంచాల, మేజర్ న్యూస్ (జులై 22) : మంచాల తహసీల్దార్ కార్యాలయం నుండి అక్రమంగా కులం, ఆదాయం సర్టిఫికెట్లు జారీ చేసిన నిందితులను సోమవారం అరెస్ట్ చేసినట్లు సీఐ బాబ్యా నాయక్ తెలిపారు. సీఐ బాబ్యా నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల తహసీల్దార్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పురం సురేష్ బాబు నకిలీ సర్టిఫికెట్ల దందాకు అలవాటు పడి మంచాల తహసీల్దార్ కార్యాలయం నుండి స్థానికేతరులకు అక్రమంగా కులం, ఆదాయం సర్టిఫికెట్లు జారీ చేశాడు. ఇది గమనించిన తహసీల్దార్ సురేష్ బాబుపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటినుండి సురేష్ బాబు పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. సురేష్ బాబుతో పాటు నగరంలోని మీ సేవ నిర్వాహకుడు పత్తి రవి కుమార్, మధ్యవర్తి గోరు రవి కుమార్‌లతో కలిసి అక్రమ సర్టిఫికెట్ల దందా కొనసాగించాడు. ఎట్టకేలకు ముగ్గురిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# సిత్మాసబర్వాల్ తక్షణమే క్షమాపణ చెప్పాలి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 22) : దివ్యాంగులపై సీనియర్ ఐఏఎస్ అధికారిని స్మితా సబర్వాల్ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని, తక్షణమే దివ్యాంగులకు క్షమాపన చెప్పాలని ఎన్‌పిఆర్‌డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ముఖ్యకూడలిలో దివ్యాంగుల సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... ఐఏఎస్, ఐపీఎస్ పోస్టుల ఎంపికలో దివ్యాంగులకు రిజర్వేషన్లపై దివ్యాంగుల శక్తి, సామర్థ్యాలను కించపరుస్తూ స్మితసబర్వాల్ ఎక్స్ వేదికగా చేసిన వాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల రిజర్వేషన్లపై ఆమె చేసిన వాఖ్యలను ఉపసంహరించుకోవాలని, తక్షణమే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు చేగూరి శేఖర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంతోష, విజయ భారతి, మనిలా, సువర్ణ, అంజయ్య, అనసూయ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) :ఆదర్శ పాఠశాల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని మోడల్‌స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఫీజులు, బట్టలు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పాఠశాలకు రావడానికి బస్సు చార్జీల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కోరారు. తమ సమస్యలపై కలెక్టర్ స్పందించారు. ఈకార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శేఖర్, రాజేందర్‌రెడ్డి, నవనీత, వేద, ప్రకాశ్, రాధాకృష్ణ, శివ, ఉపేందర్, జంగయ్య, మల్లేష్, యాదయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**మొదటిపేజీ తరువాయి...** సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 178 అర్జీలులలో భూ సర్వే, పెన్షన్ , ఇతర భూ సమస్యలకు సంబంధించినవి, ఇతర శాఖలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు (రెవిన్యూ)లింగ్యా నాయక్ , సుధీర్ కుమార్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి,వికారాబాద్ ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు బారులు తీరిన ప్రజలు

# అర్జీలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



ఫిర్యాదులను స్వీకరిస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22)ః ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు.



ప్రజావాణిలో పాల్గొన్న నాయకులు

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)రాధిక గుప్తా, డి ఆర్ ఓ హరిప్రియల తో కలిసి హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో (75) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు–మన బడి బిల్లులు వెంటనే చెల్లించాలి



దోమ, మేజర్ న్యూస్ (జులై 22)ః దోమ మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు స్కూల్ చైర్మన్ లు దోమ మండల పరిధిలోని వివిధ గ్రమ పంచాయతీ లకు సంబంధించిన అనగా బొంపల్లి, ఐనాపూర్, బడేంపల్లి, దిరసంపల్లి, దాదాపుర్, పెద్ద తండా చిన్న తండా, కొత్తపల్లి, గుండాల్, మల్లెపల్లి, కిష్టపూర్ గ్రామాల ఉన్నత,ప్రాథమిక పాఠశాలలో గత ప్రభుత్వం మన ఊరు మన బడి కింద స్కూల్ మరమ్మత్తులు, టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్, కిచెన్ చెడ్డలు నిర్మించారు. వాటికి గాను గత రెండు సంవత్సరాల క్రితమే ఎంబీ నమోదు చేశారు. కానీ ఇప్పటి వరకు పనులకు సంబంధించిన బిల్లు లు రాలేదు. ఇదివరకే ఎన్నో సార్లు కలెక్టర్ ల దృష్టికి తీసుకపోగా...గత కలెక్టర్ ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే అమౌంట్ రిలీజ్ అవుతుందని త్వరలో అమౌంట్ పడుతుందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు బిల్లుల కు సంబంధించిన అమౌంట్ విడుదల చేయలేదు. మేము అప్పులు తెచ్చి, బంగారం తాకట్టు పెట్టి పనులు చేశామని వాటికి వడ్డీ కట్టలేకపోతున్నాము అని,పనులకు సంబంధించిన బిల్లు లు ఇప్పియలని లేకుంటే స్కూల్ లకు తాళాలు వేస్తామని తెలిపారు. కలెక్టర్ సర్ కు బిల్లు ల విషయము తెలపగ 15 రోజులో ఆముంట్ పడతాయి అని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ స్కూల్ చైర్మెన్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్



బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జూలై 22)ఃసైబర్‌నేరాల పట్ల ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా అవగాహన ఉండాలని బషీరాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్ సూచించారు. మండలంలో రోజురోజు కు పెరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాల దృష్ట్యా, బషీరాబాద్ మండల ప్రజలకు, ఉద్యోగులు ఉపాధ్యాయు లకు తెలవడం కోసం ఆన్లైన్ లోనైనా ఫోన్లోనైనా ఎవరైనా మాయమాటలు చెప్పి డబ్బులు పంపమని లేదా ఓ టీపీ చెప్పమని లేదా ఏదైనా లింకు క్లిక్ చేయమని అడిగితే వారు చెప్పినట్టు మీరు చేస్తే మీ బ్యాంక్ ఖాతాలోని డబ్బులు క్షణాల్లో మటుమాయం చేస్తారన్నారు.కావున మొబైల్ ఫోన్ వాడేటప్పుడు చాలా జాగ్రత్తగా వాడలని ఆయన తెలిపారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయి డబ్బులు పోగొట్టుకున్నట్లయితే, 1930 అను నెంబర్ కు కాల్ చేసి మీరు వివరాలు చెప్పినట్టు అయితే సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ద్వారా మీ బ్యాంకు ఖాతా నుంచి వేరే బ్యాంక్ ఖాతాకు డబ్బులు వెళ్లిన బ్యాంక్ అకౌంట్ హోల్డ్ అయ్యి మరల మీ డబ్బులు మీకు వస్తాయన్నారు.ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

## అనురాగ్‌లో వారం రోజుల ఫ్యాకల్టీ ప్రోగ్రామ్ ప్రారంభం




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (జులై, 22): వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ య ూనివ ర్సిటీ లో యూనివర్సిటీ కెమికల్ డిపార్ట్‌మెంట్–స్కూల్ ఆఫ్ ఫార్మసి ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. రీసెంట్ అడ్వాన్స్‌మెంట్ ఇన్ మెటీరియల్ సైన్స్–మెడిసినల్ కెమిస్ట్రీపై వారం రోజుల పాటు జరగనున్న ప్రొ. లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫక్షటోనిక్ డివైస్ ఫర్ డ్రగ్ డిస్కవరీ–నానో టెక్నాలజీలో వస్తున్న వినూత్న ఆవిష్కరణలు, కంప్యూటేషనల్ కెమిస్ట్రీ ఆవశ్యకతను వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్‌మెంట్‌ల డీన్‌లు, హెచ్ ఓడిలుడా. విజయ్‌కుమార్, డా. వి. శ్రీనివాస్‌రావు, డా. ఎం. శ్రీనివాస్‌రావు, డా. వెంకటరమణ, ఐక్యూసీ, డా. అనంతలక్ష్మి, స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా. వసుధ భక్ష్మి, కెమికల్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడి డా. సవితబెల్వాల్, ఎఫ్‌డిపి కోఆర్డినేటర్‌లు డా. సుమన్ గౌరవ్‌సింగ్, కోఆర్డినేటర్‌లు డా. రామ్‌మోహన్, డా. రమాదేవి, ఉపాధ్యాయులు, వివిధ సంస్థల ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పరిగి అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి

● జిల్లా టీ జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్



ముకుంద నాగేశ్వర్

దోమ, మేజర్ న్యూస్ (జులై 22)ః పరిగి నియోజకవర్గ ప్రజా ప్రతినిధుల మరియు జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన మంత్రుల చేతగానితనం, అభివృద్ధిపై అవగాహనరాహిత్యం, వ్యక్తిగత స్వార్థం వల్ల దశబ్దాలుగా విద్య, ఉద్యోగ, ఉపాధి, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమల ఏర్పాటు లాంటి అభివృద్ధికి దూరంగా ఉంచబడిందని జిల్లా టీ జేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పరిగి సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాణహిత–చేవెళ్ల మరియు పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల ఇఁజీజీబ్బ–ఎఎ పనులకు బడ్జెట్ లో పూర్తిస్థాయి అత్యధిక నిధులను కేటాయించి పనులు త్వరితగతిన పూర్తగుటకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

## పోచారం మున్సిపాలిటీలో త్వరలో కుక్కడ బెడద తీరనుంది

● మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

నారపల్లి ఎంఎస్ఆర్ వీకర్‌సెక్షన్ కాలనీలో నిర్మిస్తున్న జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని కమిషనర్ వేమనరెడ్డితో కలిసి పరిశీలించిన చైర్మన్ కొండల్‌రెడ్డి....

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై, 22): వీధి కుక్కల ప్రత్యుత్పత్తి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నారపల్లి ఎంఎస్ఆర్ వీకర్ సెక్షన్ కాలనీలో మున్సిపాలిటీ సాధార ణ నిధులు దాదాపు రూ. 28లక్షలతో నిర్మిస్తున్న జంతు కుటుంబ నియంత్ర కేంద్రాన్ని సోమవారం కమిషనర్ వేమనరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ భవనం అందుబాటులోకి రానుండటంతో మున్సిపాలిటీలో కుక్కల బెడద తప్పుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రంగనాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏయూలో అడ్వాన్స్‌డ్ కంప్యూటరింగ్‌పై విశిష్ట ఉపన్యాస శ్రేణి




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జులై, 22): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఏఐ విభాగం అడ్వాన్స్‌డ్ కంప్యూటరింగ్(డిఎల్ఎస్ఎసి)పై 4వ విశిష్ట ఉపన్యాస శ్రేణిని నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్–మెషిన్ లెర్నింగ్ రంగంలో సరికొత్త అభివృద్ధిని అందించడం డిఎల్ఎస్ఎసి లక్ష్యమని తెలిపారు. డిఎల్ ఎస్ఎసి నెల వారి ప్రాతిపదికన నిర్వహించబడుతుందన్నారు. ఈ సందర్భంగా కాన్పూర్ ఐఐటిలో కాగ్లే నిపుణుడు పూర్వవిద్యార్థులు ఓం ఆశిష్‌మిశ్రా మాట్లాడుతూ ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ప్రపంచంలోకి అడుగుపెట్టడంపై వివరించారు. 145 మంది పార్టిసిపెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కన్వీనర్ విభాగాధిపతి డాక్టర్ ఎ. మల్లికార్జునరెడ్డి, కోకన్వీనర్‌లు డాక్టర్ మనోరంజన్‌దాస్, పి. అర్చన, ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్స్ రాజేశ్వర్, స్టూడెంట్ కో–ఆర్డినేటర్‌లు అర్జున్, దిలీప్ ఉన్నారు.

# మొక్కల పెంపకంతోనే మానవాళి మనుగడ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 22): వాతావరణంలో సమతుల్యత లోపిస్తే అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు. జీవకోటికి ప్రాణాధారమైన ఆక్సిజన్ అందించే మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా చేపట్టాలని ఆయన కోరారు. 7వ విడత గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమాన్ని

**– సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి**

ఒడిశా స్పీకర్ సురమాపాది, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ కుమార్ చేతుల మీదుగా భువనేశ్వర్‌లో ప్రారంభించడం జరిగిందని వారి పిలుపుమేరకు సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు,విద్యార్థుల కలిసి లక్ష్మినర్సింహ్మారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ హాయాంలో గడిచిన 10 సంవత్సరాలుగా తెలంగాణకు హరితహారం కార్యక్రమం ద్వారా కోట్ల సంఖ్యలో మొక్కలు నాటి భారతదేశంలో రికార్డు సృష్టించిందని తెలిపారు.పర్యావరణ పరిరక్షణను కాంక్షించి ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ప్రధానోపాధ్యాయులు జంగయ్య, ఉపాధ్యాయులు రాధాకృష్ణ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, మాజీ వార్డు సభ్యులు గురిగల్ల జంగమ్మ రామచంద్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కట్టుబడి ఉండాలి

**★బీసీ 'డి' నుండి బీసీ 'ఏ'లో గ్రూపులోకి ముదిరాజ్‌లను చేర్చాలి : కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 22): కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కమిటీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కట్టుబడి ఉండాలని ముదిరాజ్‌లకు బీసీ 'డి' నుండి బీసీ' ఏ' గ్రూపులో చేర్చాలని ముదిరాజ్ సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రముదిరాజ్ మహాసభ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు సోమవారం ముదిరాజ్ మహాసభ ఆర్గనైజ్ సెక్రటరీ కరోళ్ల చంద్రయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మూడు పేజీల వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ వైఎస్‌ఆర్ ప్రభుత్వంతో ముదిరాజుల స్థితిగతులపై అధ్యయనం చేయించి జీవో 15 ద్వారా ముదిరాజులను బీసీ ' డి' నుండి ' ఏ ' గ్రూపులోకి మారుస్తూ జీవో జారీ చేయడం జరిగిందన్నారు.కొంతమంది కులస్తులు మాకు ఇబ్బంది కలుగుతుందని కేసు వే స్తే దానిని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో కాసాని జ్ఞానేశ్వర్ వేశారని తెలిపారు. తెలంగాణ ఎన్నికల ముందు 2023లో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ 15 జీవో అమలు చేసి ముదిరాజ్‌లకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్నా నేటి కార్యరూపం దాల్చలేదని తెలిపారు. స్వరాష్ట్రంలో



ముదిరాజ్‌లు వివక్షకు గురైతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడాతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహేందర్ ముదిరాజ్, బాబురావు, కుక్కల కృష్ణ, అంజయ్య, కొర్వి సురేందర్, శ్రీహరి, డిల్లి గణేష్, కాకి రాములు, వెంకటేష్ ముదిరాజ్, జంగయ్య, సతీష్ చంద్ర, రమేష్, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, లింగ ం ముదిరాజ్, సుదర్శన్, ప్రవీణ్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# మొక్కలతోనే మానవాళి మనుగడ : ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 22): మొక్కలు మానవాళి మనుగడకు ఎంతో దోహదపడతాయని ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. సోమవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల రెండోవ వార్డులో మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ...చెట్లు మనుషులకు ప్రాణవాయువును అందిస్తూ పర్యావరణ్యాన్ని కాపాడుతున్నాయని తెలిపారు.చెట్లు అంతరించి పోతే ఉష్ణోగ్రతలు పెరిగి జీవుల మనుగడకు సమస్యలు ఎదురవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి వాటిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. జామ, దానిమ్మ, నందివర్ధన మొక్కలను వార్డులోని ప్రతి ఇంటికి ఉచిత పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోద యాదగిరిరెడ్డి, కమీషనర్ వెంకటరాం,మేనేజర్ పర్వతాలు, ఏఈ భార్గవ్‌రెడ్డి, ఆర్వో జంగయ్య, వార్డు అధికారి మనోహర్,మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలి – తంగడపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం పునఃప్రారంభం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) ఃప్రజలు బస్సు సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామానికి గత 3ఏళ్ల క్రితం నిలిచిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను సోమవారం పామెన భీంభరత్ పునఃప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తంగడపల్లి – శంకర్‌పల్లి వయా మడికట్టు, సంకేపల్లి, అంతప్పగూడ, పర్వేద గ్రామాల ప్రజలు బస్సుసర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల నుంచి బస్సులో ఎక్కిన మహిళలకు మహాలక్ష్మి టికెట్లు ఇప్పించారు. గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ సిబ్బందికి, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు లాభం చేకూర్చేలా సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సోసైటి ఛైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, నాయకులు శేరి అనంత్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మాజీ




సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## సాన్వి లట్టాల స్టేట్ లేవల్‌లో తన సత్తా చాటాలి



మణికొండ, మేజర్ న్యూస్(జులై 22)ః శ్రీకాకుంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్ 11 గ ర్ల్స్ సింగిల్స్ విభాగంలో సాన్వి లట్టాల అద్భుతమైన ఆటతీరుతో ఫైనల్‌లో స్టేట్‌లో జరిగే టోర్నమెంట్‌కి అర్హత సాధించిందని మణికొండ మున్సిపల్ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ పౌండర్ మరియు ఛైర్మన్ వేణు ముప్పాల అన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ సాగర్ మరియు సాంబమూర్తి మరియు జిల్లా సిఈఓ సూరిబాబు ట్రోఫి మరియు సర్టిఫికె ట్లు బహుకరించారు. యు 11 మరియు యు13 స్టేట్ టోర్నమెంట్‌కి అర్హత సాధించిన సాన్వి లట్టాలని మణికొండ మున్సిపల్ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ పౌండర్ మరియు ఛైర్మన్ వేణు ముప్పాల అభినందించారు. అంతర్జాతీయ క్రీడాకారులు మరియు మ్యాచ్ పాయింట్ కోచ్‌లు జెబిఎస్ విద్యాసాగర్, బివిఎస్‌కె లింగేశ్వర్, సాన్విని ఇంకా ఎన్నో టోర్నమెంట్‌లు గెలిచి స్టేట్ లేవల్ సత్తా చాటాలని అభినందించారు. సాన్వికి ప్రోత్సహిస్తున్న శ్లోకా స్కూల్ యాజమాన్యానికి మరియు తల్లిదండ్రులకు కూడా అభినందించారు.

## బీజేఎంసీ 20 వ వార్డులో కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి : కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 20 వ వార్డులో కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలని కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ తహ శీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలోని 20 వ వార్డులో ప్రజలకు కమ్యూనిటీ హాల్ లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రజల అవసరార్థం కమిటీ హాల్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు స్థలాన్ని కేటాయిస్తే, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కార్పోరేషన్ నుంచి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

## 31వ డివిజన్ శ్రీవిద్య టౌన్‌షిప్‌లో సీసీ రోడ్ల పనులు పరిశీలించిన మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22):31వ డివిజన్ శ్రీవిద్య టౌన్షిప్ లో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేషన్ మేయర్. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో 31వ డివిజన్ శ్రీవిద్య టౌన్షిప్ ఫేస్ 3 కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఈ బిక్కు నాయక్, కాలనీ కమిటీ సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సమరసింహారెడ్డి, టీవీ థామస్, అశోక్ రెడ్డి, వెంకట్రావు, గోపాల్ నాయక్, సోమేష్ నాయక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్ష పదవికి వస్పుల శ్రీకాంత్ నామినేషన్

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 22): యువజన కాంగ్రెస్ ఆమనగల్లు మండల అధ్యక్షుడి పదవికి జరిగే ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా పనిచేసిన వస్పుల శ్రీకాంత్ సోమవారం ఆన్‌లైన్‌లో నామినేషన్ దాఖలు చేశాడు. తనపై నమ్మకంతో యువజన కాంగ్రెస్ శ్రేణులు అధ్యక్షుడిగా గెలిపిస్తే కాంగ్రెస్ బలోపేతానికి శాయశక్తులా కృషిచేస్తానని ఈ సందర్భంగా శ్రీకాంత్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలంటూ బిజెపి నేతల వినతి



వినతి పత్రం అందిస్తున్న బిజెపి శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22): అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని సోమవారం బిజెపి ఓబీసీ మండల అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు గోవింద నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని పెంచాలన్నారు. గొల్ల కురుమలకు అధికారంలో వచ్చిన 100 రోజుల్లోనే రెండవ దశ గొర్రెలు పంపిణీ కి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్దిదారుని అకౌంట్లో వస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారన్నారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి 8 నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదన్నారు. అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసి యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు మరియు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా, పూచికత్తు లేకుండా పది లక్షల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారు. బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఆరు నెలల్లోగా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్నారని అన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని, కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదన్నారు. ప్రభుత్వం వెంటనే వారం రోజుల్లో పై విషయాల పైన చర్యలు ప్రారంభించకపోతే లక్షల మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు నిరసనలు దీక్షలు చేపడుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజనేయులు, మండల అధ్యక్షుడు సూర్యకాంత్, ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిజెపి ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, రాంపూర్ రామక్రిష్ణ, భీమయ్య, పెరుమల వెంకటేష్, నరేష్, ధనుంజయ, శేఖర్, శివ, కొండా అంజి, చెల్లపూర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చెరకుతోటను ద్వంసం చేసిన అడవి పందులు

● కాపాడాలంటుటున్న రైతు.శ్రీకాంత్.



చెరకు పంట నాశనమైనా దృశ్యం

మర్పల్లి మేజర్న్యూస్ (జులై22)మర్పల్లి మండలంలోని అల్లాపూర్గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువ రైతుకు చెందిన 20 గుంటల లో గల చెరుకు తోటను అడవి పందులు పూర్తిగా నాశనం చేశాయిని రైత లభో ధిభో మంటు తమను ఆదుకోవాలనీ కోరుతున్నాడు. తను పేద రైతుననీ కష్టపడి అప్పు తెలచ్చి కష్టించి పండించన చెరకు పంటను గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి పందలకు అనుకూలమైనా వాతావరణమనీ దానికి ఆపందుల సమూoం తన 29గుంటల చెరుకు పూర్తిగా నాశనం చేశాయనీ ఆ యువరైతు బోరుమన్నాడు. ప్రకృత్తిభీభత్సాలైనా భారి వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎలా నష్టపరిహారం ఇస్తారో అదే మాదిరిగా తమ పంటను నాశనం చేసినా అడివి పందులు కూడ ప్రకృతి వైపరిత్యాల కింద లెక్క కట్టి తమను ఆదుకోవాలనీ ఆ పేద రైతు అధికారులను ,నాయకులను కోరుతున్నాడు.

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజుల్లో రాయితీ కల్పించాలి

● టీయూడబ్ల్యుజే ఐజేయు తాలూకా అధ్యక్షుడు శివకుమార్ గౌడ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22): జర్నలిస్ట్ పిల్లలకు వారు చదివే ఆయా ప్రాంత ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల్లో 50 శాతం రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యుజే ఐజేయు తాలూకా అధ్యక్షుడు శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోనే కాకుండా యావత్ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ సమస్యలపై పోరాటం సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టులపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందని అన్నారు. ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల విషయంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ కల్పించడం సమంజసమే అని అన్నారు. జిల్లాలోని ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలతో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి త్వరలోనే చర్చించి జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలన్నారు.

# క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుంది

● కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు, అవినాష్ ● డబుల్స్ సీనియర్స్ టోర్నమెంట్ లో సత్తా చాటిన సీనియర్స్ ● దబ్బెటి నర్సయ్య గౌడ్ ,విక్రమ్ జట్టు విజయం ● రన్నెర్స్ గా త్యాడం భాస్కర్, వెంకటేష్ ● జూనియర్ జట్టు గణేష్, శివ ● రన్నెర్స్ గా రమేష్, కిరణ్ విజేతలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 22): క్రీడలతో మానసిక ప్రశాంతతతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవచ్చని కాల్ బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు అవినాష్ లు అన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీలోని కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమిలో నిర్వహించిన ఉదయం ఫ్రెండ్స్ టోర్నమెంట్ అత్యంత ఆసక్తికరంగా సాగింది. అకాడమిలో జరిగిన పురుషుల సీనియర్స్ డబుల్స్ విభాగం, జూనియర్స్ ఇరు జట్ల క్రీడాకారులు తమ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడంతో ప్రతి మ్యాచ్ అద్భుతమైన స్ఫూర్తితో కొనసాగిందని తెలిపారు. ఫైనల్స్ లో సీనియర్స్ దబ్బెటి నర్సయ్య గౌడ్ ,విక్రమ్‌విజేతలుగా నిలువగా,త్యాడం భాస్కర్, వెంకటేష్ జూనియర్స్ విజేతలు గా జట్టు గణేష్, శివ నిలువగా రన్నర్స్ గా రమేష్, కిరణ్‌ఉత్తమ క్రీడాకారులుగా కుమారస్వామి,విగ్నేష్ లు కైవసం చేసుకోగ గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం బ్యాడ్మింటన్ అకాడమి నిర్వాహకులు మధు,అవినాష్ లు మాట్లాడుతూ ప్రతి గేమ్ లోనూ క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఫిటనెస్ అనేది మన రోజువారీ జీవితంలో ఎంతో ముఖ్యమైనదని, ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు ఒక గంట వరకు శారీరక శ్రమ చేయడం తప్పనిసరని అన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా శారీరకంగా చురుకుగా ఉండాలని, శారీరక దృఢత్వాన్ని ప్రారంభించడానికి బ్యాడ్మింటన్ ఒక అద్భుతమైన ఆట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, నర్సింహా,కుమార స్వామి శ్రీనివాస్,రంగారెడ్డి,మహేందర్ రెడ్డి,శేషాంక్ రెడ్డి,మనోహర్ రెడ్డి,చంద్రమోహన్, జగదీష్, అంకిత్ తదితరులు పాల్గొన్నారు.

# బురదమయమైనా ఆర్‌యాండ్ బి రొడ్డు

● బాగు చేయించినా జి.ఆములుయాదవ్.



రొడ్డును మరమ్మత్తు చెస్తున్న దృశ్యం

మర్పల్లి మేజర్న్యూస్ (జులై22)మర్పల్లి మండల కేంద్ధంలోని సాయిబాబ మందిరం వద్ద కాంట్రాక్టర్ కల్వర్టు కట్టి బ్రిడ్జీపైనా మరమ్మత్తులు చేయకుండ వదిలి వేయడంతో గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతె రిపిలేని వర్షాలకు కల్వర్టు వద్ద బురద మయమై వాహానచోదకులకు తీవ్ర ఇబ్బందులకు గరైనారు. అదే గుండా వస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రాములుయాదవ్,స్పందించి ఆర్‌యాండ్‌భీ అధికారులతో మాట్లాడి జేసిభీ సహాయంతో రొడ్డు బురదను తొలగించి వాహానదారలకు ఊరటను కలిచారు. కల్వర్టు పనులను పూర్తిచేసిన కాంట్రాక్టర్ బ్రిడ్జీని మట్టితో నింపి వదిలి వేయడం విచారకరమనీ వెంటనే బ్రీడ్జీపైనా సి.సి రొడ్డు వేసి మరమ్మత్తులు చేయాలనీ అధికారులకు స్పీకర్ ప్రసాద్‌కుమార్‌అదేశించినట్లు వారు తెలిపారు. మండలంలోని అన్ని ఆర్.యాండ్‌భీ రొడ్డులను వేయడానికి 5వేల కోట్లు మంజూరి చేసిన్టుల రాములు యాదవ్. తెలిపారు. ముందుగా దామస్తాపూర్,బూచన్‌పల్లి ,షాపూర్, కల్కోడ,రావులపల్లి,కుడుగుంట రొడ్డులను వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పాత కుంటలో అడ్డంగా తవ్విన రోడ్డు మళ్ళీ పునరుద్దరణ

● కౌన్సిలర్ నీరజా కృషితో మోక్షం
● కమిషనర్‌తో కలిసి పునరుద్దరణకు మోక్షం కల్పించిన కౌన్సిలర్



రోడ్డున పునరుద్దరిస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 22): తాండూరు పట్టణంలోని పాత కుంటలో గల రోడ్డు ను తవ్వి వేయడంతో ప్రజల రాకపోకలకు జరిగిన ఇబ్బందులు ఎట్టకేలకు సోమవారం తొలగొలిపోయయి పాత కుంట ప్రాంతంలో భూముల హద్దుల విషయంలో కొన్ని రోజుల నుండి తీవ్ర గొడవలు జరగడం వారం రోజుల క్రితం ఆ ప్రాంతంలొ అధికారులు సర్వే జరపడం ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరగడంతో ఇక్కడి నుంచి వేసిన తాత్కాలిక రోడ్డు నా పట్ట భూమి అంటూ పాత తాండూరు కు చెందిన ఒక వ్యక్తి రెండు చోట్ల మూడు రోజుల క్రితం తవ్వి వేయడంతో ఈ ప్రాంతం నుంచి రాక పోకలు జరిపే ప్రజలు నాన ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతం ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు ఆ వార్డు కౌన్సిలర్ నీరజ బాల్ రెడ్డి రంగంలో దిగారు వెంటనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి తో సమస్య గురించి చర్చించారు. కౌన్సిలర్ నీరజా, కమిషనర్ విక్రమ్ రెడ్డి రోడ్డును తవ్విన వ్యక్తితో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు సాగారు వెంటనే జెసిబి యంత్రాన్ని తెప్పించి తవ్విన రోడ్డు ను మూసి వేసి రాకపోకలకు లైన్ క్లియర్ చేశారు. దీంతో ఈ ప్రాంతం నుంచి రాక పోకలు జరిపే వివిధ కాలనీల ప్రజలు, పాటశాలలో వారు ఊపిరి పీల్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. తమ అవస్థలను తిర్చినందున ఆ ప్రాంతం ప్రజలు కౌన్సిలర్ నీరజాను, కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి, నీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బంటు వేణుగోపాల్ కు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్

- స్కూల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి
- 17 పాఠశాలకు రూ 25 లక్షలు కౌన్సిల్ తీర్మానం
- మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22): బడంగ్పేట్ కార్పొరేషన్ లోని మల్లాపూర్, బాలాపూర్, బడంగ్పేట్ మండల పరిషత్ జిల్లా పరిషత్ పాఠశాలను మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ పర్యవేక్షించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ ,బాలాపూర్ ,బడంగ్పేట్ ,లోని మండల పరిషత్ జిల్లా పరిషత్తు పాఠశాలలో మరుగుదొడ్లను మరియు వాటి నిర్వహణను ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు ఆదేశానుసారం సోమవారం నాడు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి బడంగ్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తోపాటు అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 20 లక్షల రూపాయలతో బడంగ్పేట్ జిల్లా పరిషత్ స్కూల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అలాగే బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 17 పాఠశాలలను మరుగుదొడ్ల నిర్వహణ కోసం 25 లక్షల రూపాయలతో కౌన్సిల్ తీర్మానం కూడా చేపట్టడం జరిగిందని అన్నారు. త్వరలోనే టెండర్ పిలిచి నిర్వహణ చేపట్టి శుభ్రత పాటించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు పెద్ద భావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, ఏ. అమరేందర్ రెడ్డి, ఎర్ర జైహింద్, శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, బాలింగాని జంగయ్య, గట్టు బాలకృష్ణ, నవారు మల్లారెడ్డి, గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, మున్సిపల్ అధికారులు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులైన రైతులంతా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

★మండలంలో వానాకాలం పంటల సాగును పరశీలించిన వ్యవసాయాధికారిణి అరుణకుమారి



ఆమనగల్లు, మేజర్న్యూస్ (జూలై 22): అనుకోని విపత్తులకు గురై మృతిచెందిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమా పథకాన్ని అమలుచేస్తున్నట్లు ఆ మనగల్లు మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి తెలిపారు.ఈనెల 28 వరకు కొత్తగా పట్టదారు పాస్బుక్కులు కలిగివున్నవారితో పాటు గతంలో రైతుబీమాకు దరకాస్తు చేసుకోని రైతులంతా ఆగస్టు 4వ తేదిలోగా రైతుబీమాకు దరకాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు రైతుబీమా దరకాస్తుకు కావాల్సిన ధృవపత్రాల వివరాలను ఏఓ వివరిస్తూ రైతుబీమాకు దరకాస్తు చేసుకోవడానికి 18యేండ్ల నుండి 59 యేండ్ల వయస్సులోపు రైతులు అర్హులన్నారు. గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్న రైతులు, ఎలాంటి తప్పులు ఉన్నా సరి చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆమె వివరించారు. రైతు పట్టాదారు పాస్బుక్, బ్యాంక్ పాస్బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో పాటు నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను పట్టాదారు స్వయంగా వచ్చి ఆయా క్లస్టర్ల వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓలకు దరఖాస్తు చేసుకోవాలని .ఓ అరుణకుమారి సూచించారు. అనంతరం మండల పరిధిలోని సింగంపల్లి, ఆకుతోటపల్లి గ్రామాలలో రైతులు వేసిన వానాకాలం పంటలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులు పత్తి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలను ఆమె పరిశీలించి పత్తిలో ఆకులు ఎర్రబారడం గమనించి ఇమెడా క్లోప్రిడ్ 200గ్రాములు + సాఫ్ 250గ్రాములు + ఫార్ములా 4 400 గ్రాములు కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆయా గ్రామాలను ఏఓ అరుణకుమారి సందర్శించిన సమయంలో ఆమె వెంట ఏఇఓలు సాయిరాం, శివతేజ , రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ కళాశాల హాస్టల్ను వెంటనే ప్రారంభించాలి

–ఏఎస్డబ్ల్యూవోను సస్పెండ్ చేయాలి




చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 22) ఃఎస్సీ కళాశాల హాస్టల్ను వెంటనే ప్రారంభించి ఏఎస్డబ్ల్యూవోను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికి కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఎస్డబ్ల్యూవో వెంకట్ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ కళాశాల వసతి గృహంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు వసతి పొందుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుకుంటున్నారన్నారు. గత ఆరేళ్లుగా స్థానిక వసతి గృహంలో ఉంటూ విద్యానభ్యసిస్తున్నారని, ఈ ఏడాది కళాశాల వసతి గృహం ఏఎస్డబ్ల్యూవో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ హాస్టల్ను ఇప్పటివరకు ప్రారంభించలేదన్నారు. పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి ఏఎస్డబ్ల్యూవోను సస్పెండ్ చేయాలని కోరారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు, ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయిగణేష్ తదితరులు ఉన్నారు.

# బిసి డిక్లరేషన్ అమలుకై బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి వినతి



నందిగామ, మేజర్న్యూస్ (జూలై 22): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి బహిరంగసభ వేదికగా ఇచ్చిన బిసి డిక్లరేషన్ హామిని వెంటనే అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ జనతాయువమోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అన్నారం రాజుగౌడ్ ఆధ్వర్యంలో నందిగామ మండల తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. బిజెవైఎం రాష్ట్ర కమిటి పిలుపుమేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కులగణన, బిసి డిక్లరేషన్ వంటి అత్యంత ప్రధానమైన హామిలను నెరవేర్చకపోగా అరకొరగా అమలుచేసిన రుణమాఫీతో సంబురాలు జరుపుకోవడం చిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన బిసి డిక్లరేషన్ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుచేసి బిసిల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి అన్నారం రాజుగౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్,సిహెచ్ చెన్నయ్య, మండల అధ్యక్షులు ఎర్రోళ్ల జంగయ్య, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు సుధాకరప్ప, మాజీ మండల అధ్యక్షులు మోహన్సింగ్, ఎస్టి మోర్చా నాయకులు రమేష్, బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు హేమంత్నాయక్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు కావలి సత్యం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బాను ప్రసాద్, బీజేవైఎం నాయకులు కరుణాకర్, బూత్ అధ్యక్షులు రాఘవేందర్రెడ్డి పాల్గొన్నారు.

# నార్సింగి మున్సిపల్ చైర్మెన్తో కలిసి మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్ ఆదిత్యారెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జులై 22) : ప్రజలు స్వచ్ఛందంగా వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఆదిత్యారెడ్డి అన్నారు. సోమవారం 14 వ వార్డులో కౌన్సిలర్ చెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యంగా మొక్క లను నాటాలని కోరారు. వాతావరణం సమతుల్యంగా ఉండాలంటే చెట్ల ప్రాధా న్యం ఎంతో ఉందన్నారు. వృక్ష సంపదను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలన్నారు. అందరి సహకారంతోనే వన మహోత్సవం కార్య క్రమం విజయవంతమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, 14 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# బీసీ డిక్లరేసన్ అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

★ మహేశ్వరం అంసెబ్లీ కన్వీనర ఎల్మటి దేవేందర్రెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( జూలై 22): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చి హామీ మేరకు బీసీ డిక్లరేషన్ అమలు చేయడంలో విఫలమయిందని అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చ పిలుపు మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిప్రతం అందజేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవేందర్రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడ్డ 100 రోజుల్లో అమలు చేస్తేమని చెప్పిన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు కావస్తున్న కార్యాచరణ చేయకుండా బీసీలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మండల ఓబీసీ మోర్చ అధ్యక్షుడు నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ఓబీసీ మోర్చ నాయకులు ఎగ్గిడి సత్తయ్య, గుమ్మడవెల్లి,బేగంపేట్ మాజీ సర్పంచ్లు గౌర ప్రభాకర్, వరికుప్పల గోవర్ధన్, సొసైటి డైరెక్టర్ గౌర వెంక టేష్, పల్లె కృష్ణ గౌడ్, నిమ్మ అంజిరెడ్డి, నల్లబోలు నర్సింహారెడ్డి,సురసాని భూమిరెడ్డి,శ్రీకాంత్, ఎడ్ల వెంకటేష్, వెంకట్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బోనాల ఉత్సవాలలో పాల్గొన్న అందెలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 22):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో ఆదివారం జరిగిన బోనాల ఉత్సవాలలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ పాల్గొని పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్,17వ వార్డ్ కౌన్సిలర్ శ్రీధర్ గౌడ్, పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు అందేలా శ్రీరాములును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మనోజ్,సంతోష్ హరికృష్ణ,షేర్సింగ్,బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఐదవ వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ శ్రీనాథ్రెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (జులై 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఐదవ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని కార్పొరేటర్ శ్రీనాథ్రెడ్డి అన్నారు. సోమవారం వార్డు పరిధిలోని హైదర్షాకోట్ సాయిరాంనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శ్రీనాథ్రెడ్డి రూ.55 లక్షలతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనాథ్రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. అందరి సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్రెడ్డి, ఫణి, కుమార్, కిషన్రావు, నరేందర్, రమణ, తిప్పన్న, మూర్తి పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్‌లకు ఆర్థికంగా చేయూత



మేడ్చెల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22)ః ట్రాన్స్ జెండర్ లకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను అందిస్తుందని జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ లోనిప్రజావాణి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గౌతం చేతుల మీదుగా ట్రాన్స్ జెండర్ లకు ఆర్థిక పునరావాస పథకం క్రింద చెక్కులను అందజేశారు. ట్రాన్స్ జెండర్ ల సంక్షేమంలో భాగంగా 2022 -2023 ఆర్థిక సంవత్సరానికి గాను పదిమందికి ఒక్కొక్కరికి రూ.లు 50,000 చొప్పున లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. జిల్లాలోని అర్హులైన లబ్ధిదారులు ఎక్కువమంది ఉండడం వలన 21 మందిని ఎంపిక చేయడం జరిగిందని, దీనికిగాను జిల్లా సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి చొరవ తీసుకొని జిల్లాకు అదనంగా నిధులు తెప్పించి అర్హులైన మిగతా 11 మందికి ఒక్కొక్కరికి రూ.లు 50 వేల చొప్పున 5 లక్షల 50వేల రూ.ల చెక్కులు జిల్లా కలెక్టర్ గౌతం చేతుల మీదుగా అంద జేయడంమైనది. ఇట్టి లోన్లు వంద శాతం సబ్సిడీతో వారికి చేయూత నందించి ఏదైనా వ్యాపారం చేసుకోవడం కి తోడ్పాటు కల్పించడమైనదన్నారు. 26 మందికి ట్రాన్స్ జెండర్ లకు గుర్తింపు కార్డులు జారీ చేయడమైనది. వీటి ద్వారా వారికి సులువుగా రేషన్ కార్డు , ఇండ్లు మంజూరు చేయడానికి దోహదపడతాయన్నారు. జిల్లాలోని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ సంస్థలోని అనాథ , వదిలేయబడిన చిన్నారులు వారి యొక్క చదువులకు సజావుగా కొనసాగించడానికి జిల్లాలోని 15 మండలాల అధికారులకు తహసిల్దార్ , మునిసిపల్ కమిషనర్ల సమన్వయంతో పిల్లలకు బర్త్, క్యాస్ట్ సర్టిఫికెట్స్ మంజూరు చేయించి కలెక్టర్ చేతుల మీదుగా చిన్నారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు (లోకల్ బాడీ) రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, లా అధికారి చంద్రావతి, బాల రక్ష భవం కో-ఆర్డినేటర్ నాగమణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎండి ఇంతియాజ్ రహీం, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగ్‌లు పంపిణీ



బ్యాగ్‌లను అందజేస్తున్న అంకిత ఫౌండేషన్ సభ్యులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 22)ః వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలని అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ , జాంబ పూర్ తాండ, కొట్టం గుట్ట తండా మద్దుల గడ్డ తండాలలోని ప్రాథమిక పాఠశాలలో 105 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, మాట్స్, చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని, అలాంటి పిల్లలను గుర్తించి, మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక వలస కూలి , భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు. పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళి, వరలక్ష్మి, మహేందర్, బొగేష్ చంద్రయ్య, అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, అంగన్వాడి టీచర్లు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, ద్వాక్రా మహిళలు , యువజన సంఘాల ప్రతినిధులు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తాండూరులోని అమ్మవారి జాతరకు రండి

● ఎమ్మెల్యే ను కోరిన అధికారులు



జాతరకు రావాలి అని కోరుతున్న అధికారి నరేందర్

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 22)ః తాండూరు టౌన్ లో నీ శ్రీ కాలికా దేవి బోనాల జాతరకు రావాలి అని సోమవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ కోరారు ఈ నెల 28,29, తేదీల్లో జరిగే జాతర వేడుకలకు రావాలి అని వారు కోరారు ఈ మేరకు హైదరబాద్ నగరంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాసానికి చేరుకొని పత్రికను అందించారు జాతరకు తప్పని సరిగా వస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారితో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు మురళీ కృష్ణ గౌడ్, మైపా ల్ రెడ్డి, అధికారి నరేందర్ ఉన్నారు.

# మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా రాధికా గుప్తా



కలెక్టర్‌కు మర్యాద పూర్వకంగా మొక్కను అందజేస్తున్న అదనపు కలెక్టర్ రాధికా గుప్తా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్)గా రాధికా గుప్తా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం ను ఆమె మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసారు. అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియలు అమెకు అభినందనలు తెలిపారు.

# బాధ్యతలు స్వీకరించిన సుశీల్ కుమార్ సిండే



సుశీల్ కుమార్‌షిండే

ధారూర్ మేజర్ న్యూస్ (జూలై 22)ః మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సుశీల్ కుమార్ సిండే నూతన సూపర్డెంట్ గా బాధ్యతలు స్వీకరించారు.గతంలో బంట్వారం మండలంలో సూపర్డెంట్ గా పనిచేసి ధారూర్ మండలానికి సూపర్డెంట్ గా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని అన్నారు.

# చౌడపూర్ మండల కేంద్రంలో కార్యాలయాల నిర్మాణానికి భూ సర్వే



భూసర్వే నిర్వహిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 22)చౌడపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయానికి, కేజీబీవీ పాఠశాల నిర్మాణానికి తహసిల్దార్ ప్రభూలు ఆధ్వర్యంలో భూ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లింగప్ప, సర్వేయర్ భాగ్యవతి, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్, సలీమ్, మసయ్య, చెవ్వ యాదయ్య, గోపాల్, బాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బొంరాస్‌పేట్ పీహెచ్‌సీని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి పల్వాన్‌కుమార్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జూలై 22): బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పీహెచ్‌సీని జిల్లా వైద్యాధికారి పల్వాన్‌కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుడంఅ సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు. సాధారణ వార్డు, డెలివరి వార్డులను పరిశీలించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో భాగంగా బొంరాస్‌పేట్ పీహెచ్‌సీలో పైలెట్ ప్రాజెక్టుగా 18 సంవత్సరాల్లోపు పిల్లల్లో ఉండే పుట్టుకతో వచ్చే లోపాలు, వంశపార్యంపరంగా వచ్చే లోపాలు, పెరుగుల లోపాలను గుర్తించడం కోసం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు మంగళవారం ఒక రోజు శిక్షణ నిర్వహించడం జరుగుఖిఉందని తెలిపారు. అనంతరం బొంరాస్‌పేట్ రైతువేదికను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీంద్రయాదవ్, వైద్య సిబ్బంది హేమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థినికి చేయూత

● బీటెక్ విద్యార్థిని అందుషారాణికి ఆర్థిక సహాయం అందించిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ● బీటెక్ పూర్తయ్యే వరకు ఆదుకుంటానని హామీ



విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 22)ః బోడుప్పల్ కార్పొరేషన్ ఐదో డివిజన్ పరిధిలోని భీమ్ రెడ్డి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద విద్యార్థిని అందూషరాణి విద్యలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ బీటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. వారి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అందుషరాణి ఉన్నత చదువులకు ఆర్థిక సహాయాన్ని అందించి అండగా నిలిచారు.అంతేకాకుండా ప్రతి సంవత్సరం ఆర్థికంగా ఆదుకుంటానని, విజయవంతంగా బీటెక్ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగం సాధించాలని పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించడమే కష్టంగా పరిస్థితిలో తమ కూతురు ఉన్నత చదువు కోసం ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచిన కార్పొరేటర్ పద్మారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. నాయకులు పబ్బు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకున్న నరేశ్‌రాజ్‌కు సన్మానం



ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 22): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్ విద్యలో విశేషమైన, విశిష్టమైన సేవలకు గుర్తింపుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కించుకోవడంతో పాటు వర్తి వెల్నెస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వరత్న అవార్డు అందుకోవడంతో సోమవారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, కరస్పాండెంట్ డి.లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు జనార్ధన్, నాగేంద్రమ్మ, శకుంతల, మహేందర్, సంగీత, మేరాజ్, సనా, ఫాతీమా, నాజీయా, అరుణజ్యోతి, అరుణ, ప్రభాకర్, అతిఖ్, సంతోష్ తదితరలుఉ పాల్గొన్నారు.

# ఇంటింటా ఇన్నోవేటర్ దరఖాస్తులకు ఆగస్టు 3 చివరి తేదీ....

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్



కలెక్టరేట్‌లో ఇంటిటా ఇన్నోవేటర్ పోస్టర్ విడుదల చేసిన కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జూలై22):స్థానిక సమస్యల పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలకు అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తోందని,వినూత్న ఆవిష్కరణ దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 3,2024, అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ ఏర్పాటు చేసిందని, గృహిణి నుండి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు, విద్యావేత్తలు, వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం హాలు నందు ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్థానిక సమస్యలను పరిష్కరించే వినూత్న ఆవిష్కరణలు పంపించే అవకాశం ఇంటింటా ఇన్నోవేటర్ కల్పిస్తుందని తెలిపారు.వినూత్న ఆవిష్కరణలు దరఖాస్థు చేసుకోవడానికి చివరి తేదీ 3 ఆగస్టు 2024 అన్నారు.ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిందని,గృహిణి నుండి పాఠశాలలు, కళా శాలలు స్థాయి విద్యార్థులు, విద్యావేతలు, వ్యవసాయదారులు ఇలా ఎవ్వరైన ఇందులో పాల్గొనవచ్చుని ఆయన తెలిపారు.

**దరఖాస్తు చేసుకొనే విధానం :--**

- పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, చిరునామా, మండలం, జిల్లా.
- ఆవిష్కరణ పేరు
- ఆవిష్కరణ వివరిస్తూ 100 పదాలలో రాసి పంపండి.
- ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు.
- ఆవిష్కరణ వీడియో 2 నిమిషాలు.
- పైన చెప్పిన వివరాలు అన్నియు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నెంబర్ 9100678543 కు ఆగస్టు 3వ తేదీ 2024. లోపు పంపించాలని తెలిపారు.

ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్,ట్రైని కలెక్టర్ ఉమా హారతి ,ఆర్ డి ఓ వాసు చంద్ర ,ఇన్నోవేషన్ మిత్ర వినీత్ సిధార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సీఎం కార్యదర్శి సమీక్ష



అభివృద్ధి పనులపై సమీక్షిస్తున్న సీఎం కార్యదర్శి మాణిక రాజ్

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 22): వికారాబాద్ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సీఎం కార్యదర్శి మాణిక రాజ్ సోమవారం కొడంగల్ పట్టణంలోని కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ కార్యాలయంలో వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తా పట్నాయక్‌లతో సమీక్షించారు. జిల్లాలో చేపడతున్న అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షలో నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వికారాబాద్, నారాయణపేట అసిస్టెంట్ కలెక్టర్‌లు ఉమా హరతి, గరిమ నరుల, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సీఎం కార్యదర్శి మాణిక రాజ్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



సీఎం కార్యదర్శి మాణిక రాజ్‌కు స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

# ఆశ వర్కర్ లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి

- ఆశాలను కార్మికులుగా గుర్తించాలి
- సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22): ఆశ వర్కర్ లకు ఫిక్స్డ్ వేతనం చెల్లించాలని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేసారు.తెలంగాణ ఆశా వర్కర్స్, యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం మేడ్చెల్ కలెక్టరేట్ వద్ద తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేసారు .ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు ఏ.హేమలత మాట్లాడుతూ... ఆశ వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి వెట్టి చాకిరి చేస్తున్నారని ప్రభుత్వాలు మారిన సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు . ఆశ వర్కర్లకు ఫిక్సడ్ వేతనం ఇవ్వాలని, ఇఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ ,పెన్షన్ చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం యూనియన్ కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి మాట్లాడుతూ... ఆశ వర్కర్ డ్యూటీలో చనిపోయిన వారి కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన సమ్మె హామీలు అమలు చేయాలని కోరారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఆశ వర్కర్ల న్యాయపరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణ కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందించారు. కలెక్టర్ ఆఫీస్ వద్ద కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే వివేకానంద ను కలవడం జరిగిందని, ఆశాల సమస్యల మీద అసెంబ్లీలో మాట్లాడతానని మాట ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పద్మ ,రాధా, కవిత కోమలత, మంజుల , సబియా ,అనిత , లింగస్వామి, రాజశేఖర్, మల్కాజిగిరి నాయకులు నర్సింగ్ రావు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు సిద్ధం కమిషనర్ శరత్‌చంద్ర



పనులను చేయిస్తున్న కమిషనర్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : బోనాల ఉత్సవాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని 14 వార్డు, 17 వ వార్డులలో పీరంచెరువు ఓల్డ్ విలేజ్, వెంకటేశ్వర కాలనీలలో జేసీబీ, ట్రాక్టర్ల సహకారంతో రోడ్ల వెంట ఉన్న క లుపు మొక్కలు, గడ్డి మొక్కలను, మట్టికుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లో బోనాల ఉత్సవాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్పోరేషన్‌లో ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పని చేస్తున్నామని, బోనాల ఉత్సవాల్లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే తమకు తెలియజేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, సానిటరీ జవాన్లు, సుభాష్, సురేష్, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆకాంక్ష ఫుడ్ కోర్టు ప్రారంభించిన మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 22): శ్రీ అకాంక్ష ఫుడ్ కోర్టు ను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా రెడ్డి. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల గూడ లలిత నగర్ లో శ్రీ ఆకాంక్ష ఫుడ్ కోర్టును రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పద్మ అంజయ్య, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దయ చూపని 'ధరణి'

- ఆపరేటర్లకు ఆరు నెలలుగా అందని వేతనాలు
- ఈఎంఐలకు, కుటుంబ పోషణలకు అప్పులే దిక్కు



మంచాల, మేజర్ న్యూస్ (జులై 22) :

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి ధరణి ఆపరేటర్లకుఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఈఎంఐలు కట్టలేక, కుటుంబ పోషణకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. తహసీల్దార్ సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఈ సెంటర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ప్రైవేట్ ఏజెన్సీ సంస్థ ద్వారా బీటెక్, డిగ్రీ పూర్తి చేసిన వారిని నియమించింది. ఇప్పటివరకు సక్రమంగా జీతాలు అందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫీల్డ్ టెక్నికల్ స్టాప్‌కు ప్రతి నెలా 12,031 రూపాయల వేతనం చెల్లిస్తున్నారు. గతంలో వీఆర్‌ఏలకు డిడివో అకౌంట్ ద్వారాజమ చేసినట్లుగా ధరణిలోపనిచేస్తున్నటువంటి ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్‌లకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇంక్రిమెంట్ ఇవ్వాల్సి ఉండగా, ఇంక్రిమెంట్ ఇవ్వకుండా నెలసరి వేతనం సక్రమంగా జమ చేయడం లేదని వాపోతున్నారు. ఫిబ్రవరి 2024 నుండి జూన్ వరకు ఆరు నెలల వేతనాలు పెండింగ్‌లోఉంచారని అన్నారు. జీతభత్యాల కోసం గత ప్రభుత్వంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా పత్రాలు సమర్పించినా ధరణి ఆపరేటర్లపై దయ చూపడంలేదన్నారు. చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్న ఆపరేటర్లకు వేతనాలు పెంచాలని కుటుంబ పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదే విధంగా జీవో పెంబర్ 63ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్లకు 31040 వేతనం అమలు చేయాలని , ధరణిలో పనిచేస్తున్న ఆపరేటర్లను ఆదుకోవాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు.

# దోర్నాలపల్లి చెరువుకు దారేది

● కబ్జాకు గురైన నక్షబాట
● ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు,గ్రామస్తులు



దోమ, మేజర్‌న్యూస్ (జులై 22): రైతులు వ్యవసాయం చేసుకునేందుకు నీటి కొరత లేకుండా భూగర్భజలాలు కాపాడుకునేందుకు ఏర్పాటు చేసినటువంటి చెరువులకు నక్ష బాటలు కబ్జాకు గురి కావడంతో వ్యవసాయం ప్రశ్నార్థకంగా మారింది. మండల పరిధిలోని దోర్నాల పల్లి గ్రామంలోని పోతిరెడ్డి చెరువుకు, రైతుల పొలాలకు వెళ్లే తాతల కాలం నాటి నక్షబాటను హైదరాబాద్ కు చెందిన వ్యక్తి చుట్టుపక్కల భూమిని కొనుగోలు చేసి నక్షబాటను ఆక్రమించాడు. దీంతో చుట్టుపక్కల రైతులు, గ్రామస్తులు చెరువుకు వెళ్లే నక్షబాటను విడిపించి తమకు న్యాయం చేయాలని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మేము పుట్టకముందు నుంచి ఈ బాట ఉండేదని, ఇటీవల కొంతమంది కొనుగోలు చేసి ఆ బాటకు అడ్డంగా గేటుని ఏర్పాటు చేసి, పొలం చుట్టూ కడ్డీలు పాతి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని రైతులు తహసిల్దార్ ముందు మొరపెట్టుకున్నారు. దోర్నాల్ పల్లి గ్రామ శివారులోని 45 సర్వే నెంబర్ లో హైదరాబాద్ కు చెందిన వ్యక్తి పొలం కొనుగోలు చేసి నక్ష బాటను తన పొలంలోకి ఆక్రమించి ప్రహరీ ఏర్పరచుకొని పెద్ద గేటు పెట్టి పోతిరెడ్డి చెరువుకు, చుట్టుపక్కల పొలాల రైతులను పోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువుకు వెళ్లే నక్ష బాట కబ్జాకు గురి కావడంతో చెరువు కింద వ్యవసాయం చేసే రైతులు జీవనాధారం కోల్పోతున్నారు. కనీసం మూగజీవాలకు చెరువులో నీరు త్రాపడానికి కూడా దారి లేకుండా పోయిందని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసిల్దార్ పురుషోత్తం వెంటనే స్పందించి సర్వేయర్ తో సర్వే చేయించి తదుపరి చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ రెడ్డి , శ్రీనివాస్,రామ్ రెడ్డి , నాగేందర్ రెడ్డి, చంద్ర నాయక్ ,సురేష్ గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం వీడ్కోలు



వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 22): మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీడీవో గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఎంపీవో రమేష్ మండల కార్యదర్శులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా 19 మంది కార్యదర్శులు బదిలీపై వెళ్లిన వారిని స్థానికంగా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వై వెంకటేశం, ఎంపిడిఓ రాఘువులు, సీనియర్ పంచాయతీ కార్యదర్శి చారి, మాజీ సర్పంచులు, పాషా , సి సి లు భార్గవ్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీనివాస్ లు, కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ఘన సన్మానం

★సల్బత్తాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.

బంట్వారం, మేజర్‌న్యూస్ (జులై 22): బంటారం మండల పరిధిలోని సల్బత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న రవికుమార్ ప్రసాద్ ఉపాధ్యాయులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సల్బతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతనంగా వచ్చిన ఐదుగురు ఉపాధ్యాయులు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు సర్వసాధారణమని ఆ గ్రామంలో ఉన్నన్ని రోజులు గ్రామ పాఠశాలకు విద్యార్థులకు అభివృద్ధి పథంలో నడుపుటకు ఉపాధ్యాయుల కృషి ఎంతైనా ఉంటుందని అన్నారు. ప్రసాద్ కుమార్ 12 సంవత్సరాలు, రవికుమార్ 9 సంవత్సరాలుగా విద్యార్థులకు మంచి విద్యను అందించి ఈ సంవత్సరం పాఠశాలకు 100% రిజల్ట్ తీసుకురావడం జరిగిందని అన్నారు. రవికుమార్ మాట్లాడుతూ బదిలీపై నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలుపుతూ.. గ్రామస్తులతో విద్యార్థులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని 9 సంవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వర్తించి మరొక పాఠశాలకు వెళ్లడం బాధాకరమని బదిలీల్లో భాగంగా వెళ్లడం జరుగుతుందని అన్నారు. కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులతో గ్రామస్తులతో మంచిగా మెలిగి పాఠశాలను అభివృద్ధి పదములోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, మహేందర్ రెడ్డి, తుకారం, కృష్ణ, చంద్రిక వెంకటేశం,ఖాజా,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు శివకల, అంగన్వాడీ టీచర్ స్వరూప, పూర్వ విద్యార్థి అంజిలయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో చైన్ స్నాచింగ్

● బంగారు పుస్తేల తాడు తెంచుకుపోయిన దుండగులు



భాధితురాలు స్వరూప.

కీసర,మేజర్‌న్యూస్:కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం మున్సిపల్‌లో చైన్ స్నాచింగ్ జరిగింది. సోమవారం జరిగిన ఘటనకు సంబంధించి భాధితురాలు అన్నారం స్వరూప(65) కీసర పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆదారంగా వివరాలు ఇలా ఉన్నాయి... నాగారం మున్సిపల్ వెంకటేశ్వర నగర్ కాలనిలో నివాసం ఉండే భాధితురాలు స్వరూప తన ఇంటికి నాగారం మెయిన్ రోడ్డు గుండా మెడికల్ షాపు ముందు నడుచుకుంటూ వెళుతుంది. ఈలోగా ఆటుగా ఒక గుర్తు తెలియని వ్యక్తి వెనుక వైపు నుండి వచ్చి ఆమె మేడలోని బంగారు పుస్తెలతాడు, రెండు లాకెట్లు ఉన్న ఒక దారాన్ని లాక్కొని బైక్‌పై పారిపోయాడు. జరిగిన సంఘటనతో ఆమె కేకలు వేస్తూ అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆమె కీసర పోలీసులకు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయగా సిఐ వెంకటయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

బషీరాబాద్,మేజర్‌న్యూస్ (జులై 22):బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన ఏనుముల దేవప్ప కొన్ని రోజుల నుండి అనారోగ్యనికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించారు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పట్లోళ్ల మహేందర్ రెడ్డి,మృతుని కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నరేష్ కుమార్, అంజిలప్ప, పోతురాజు ప్రభాకర్, రాజు, కే నరసింహులు,శివకుమార్, భీమప్ప, ఎనుముల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



దోమ, మేజర్‌న్యూస్ (జులై 22): విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... దోమ మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సున్నాల అనంతయ్య అదే గ్రామానికి చెందిన వెంకట నరసింహారెడ్డి పొలం పౌలుకు తీసుకొని చేస్తున్నాడు. ఆ పొలంలో బోరు నడవడం లేదని అదే పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లగా అక్కడ ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి క్రింద పడిపోగా చికిత్స నిమిత్తం పర్యాయపత్రికి తీసుకుని వెళ్ళగా అక్కడి నుంచి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఈషా హాస్పిటల్ వెళ్లగా అక్కడి నుంచి నిమ్స్ తీసుకెళ్లి చికిత్స చేయిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు హనుమంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయునికి ఘన సన్మానం



ధారూర్ మేజర్ న్యూస్ (జూలై 22): మండల పరిధిలోని ఎబ్బనూర్ గ్రామంలో సోమవారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి బదిలీపై చింతకుంట వెళుతున్న శివయ్య సార్ కు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శివ్వయ్య మాట్లాడుతూ బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందని అయినా ఉపాధ్యాయ వృత్తిలో బదిలీలు తప్పవని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలకు రోజు వచ్చి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనా శాఖ అధికారిణిగా ఎం.రాధిక



ఎం.రాధిక

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 22): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిగా ఎం.రాధిక బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై మేడ్చల్ జిల్లాకు విచ్చేయగా ఇక్కడ సేవలందించిన ఎం.వై. నిర్మల సంగారెడ్డి జిల్లా కు బదిలీ అయ్యారు.

# శ్రీ గాయత్రి అమ్మ వారికి వెండి పాదపీఠము, గొడుగును అందజేసిన దాతలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూల్కె 22) : శ్రీ గాయత్రి మహా క్షేత్రంలో శ్రీ గురు రాఘవేంద్ర స్వామికి, గాయత్రి అమ్మవారికి గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీగాయత్రి దేవాలయానికి విచ్చేసి భక్తులకు కోరికలు తీరడంతో అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి అమ్మవారికి ముగ్గురు భక్తులు వెండి పాదపీఠము, గొడుగును తాతలుగా ముందుకు వచ్చి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

## గండిపేట్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ వైస్ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈశ్వరప్పలు అన్నారు. సోమవారం నార్సింగి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అప్ప ఆధ్వర్యంలో గండిపేట్ మండల తహశీల్దార్‌ను బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఓబీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారంలోకి రాగానే ఆరు నెలల్లో బీసీ కుల గణన చేసి రిజర్వేషన్లు పెంచుతామని, స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామన్నారు. ప్రభుత్వ సివిల్ కన్‌స్ట్రక్షన్స్, మెయింటె నెన్స్ కాంట్రాక్టులలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను కలిస్తామన్నారు. గొల్లకురుమలు అధికారంలోకి వచ్చిన వెంటనే రెండవ దశ గొర్రెల పంపిణీకి రూ.2 లక్షలు, బీసీ సబ్‌ప్లాన్‌కు తగిన నిధులు మంజూరు, చట్టబద్ధమైన జ్యోతిరావుపూలే బీసీ సబ్‌ప్లాన్‌కు ఏడాదికి రూ.20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లల్లో రూ.లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని గాలికి వదిలేశారని, కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసమే హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణ, నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు చిక్కిర భిక్షపతి యాదవ్, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు చిలుకూరి బీరప్ప, బీజేఎంసీ అధ్యక్షులు మహేష్ యాదవ్, కౌన్సిలర్ వందన నాగేష్, పీఎస్ మల్లారెడ్డి, సత్యానారాయణ, సిద్ధప్ప, మెండే నాగేష్, శ్రీశైలం యాదవ్, నర్సింగ్‌రావు, కిరణ్, శివరాజ్, మల్లేష్, శివకుమార్, ఆనంద్‌రావు, బ్రహ్మాచారి, చిన్నయ్య, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

**–అత్తెల్లి జగన్నాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ.50వేలు విరాళం**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 22) : ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని అర్చకులు అయ్యవారి వెంకటచార్యులు, శేషాద్రి చార్యులు తెలిపారు. చేవెళ్ల గ్రామానికి చెందిన అత్తెల్లి జగన్నాథ్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తల్లి భాగ్యమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50వేలు అందజేశారు. తన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఆలయాభివృద్ధికి విరాళం ఇవ్వడం పూర్వజన్మసుకృతమని, ఆలయాభివృద్ధికి తమవంతు భాగస్వామ్యం అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం దాతలను గ్రామస్థులు శాలువాలతో సత్కారించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# చేపల మృత్యువాత



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 22): కందుకూరు మండలం నేదునూరు నల్ల చెరువులో విషప్రయోగంతో 2 టన్నుల చేపలు మృత్యువాత పడ్డాయి. సోమవారం సోమవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షులు లింగం ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ఆడిట్ కమిటీ డైరెక్టర్ దూస వెంకటేష్ ముదిరాజ్, మంచాల అధ్యక్షుడు తలారి సతీస్ చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ముదిరాజ్, కందుకూరు గ్రామఅధ్యక్షుడు ఎడ్ల ఉదయ్‌లు చెరువు వద్ద చేరుకుని పరిశీలించారు. పరీక్షల నిమిత్తం చేపలు ల్యాబ్‌కు పంపిచి టెస్ట్ చేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ, జంగయ్య, రమేష్, తాళ్ల బాలేష్, పాండు, పర్వతాలు, యాదయ్య, నగేష్, యాదగిరి, వెంకటేష్ లు పాల్గొన్నారు.

# రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసకోవాలి

**★మండల వ్యవసాయ అధికారి లావణ్య**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 22): అర్హత పొందిన రైతులు రైతు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. సోమవారం పత్రిక ప్రక టనలో తెలుపుతూ... కొత్తగా పట్టదారు పుస్తకం పొందిన ధరణిలో రిజిస్ట్రేషన్ 28 తేది జూన్, 2024 కి ముందు పట్టాదారు పాస్ బుక్ వచ్చిన రైతులు, ఇంతకు ముందు దరఖాస్తు చేసుకోని రైతులు ఆగస్టు 4 తేది వరకు దరఖాస్తు చేసుకో వాలన్నారు.గతంలో బీమా చేసుకున్న రైతులు బీమాలో మార్పులు చేర్పుల కోసం ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.18–59 సంవత్సరాల వయసు గల రైతులు నేరుగా రైతు పాసుబుక్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందించాలని తెలిపారు. ఎల్.రాజు (కందుకూరు క్లస్టర్),రాఘవేందర్ (మీర్‌ఖాన్ పేట్ క్లస్టర్)ఏ. సృజన (రాచులూరు క్లస్టర్),టి. ప్రభావతి (నేదునూరు క్లస్టర్), ఏ.అర్చన (గుమ్మడ వెల్లి క్లస్టర్), జె.శ్రీహరి ( పులిమామిడి క్లస్టర్)లను సంప్రదించాలని సూచించారు.

# ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్

**– తల్లిదండ్రులకు కౌన్సిలింగ్**




ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 22): ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం సాయంత్రం ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న ముగ్గురిని అధుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఆమనగల్లు సబ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ యాదవ్ తెలిపారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థినీల పట్ల ఆకతాయిలు ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్నట్లు అందిన సమాచారం మేరకు బస్టాండ్ ఆవరణకు చేరుకొని ముగ్గురిని అధుపులోకి తీసుకున్న అనంతరం వారి తల్లిదండ్రులను పలిపించి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఎవరైనా ఈవ్ టీజింగ్‌కు గాని, అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా కఠినచర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్.ఐ తెలిపారు.

## బీజేఎంసీ ఏడవ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం : కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నామని ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. సోమవారం బీజేఎంసీ ఏడవ డివిజన్ పరిధిలోని రాధానగర్ కాలనీలో రూ.7 లక్షలు, నర్సారెడ్డిలో రూ.35 లక్షల వ్యయంతో నూతన డ్రైనేజీ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. డ్రైనేజీ వ్యవస్థ పటిష్టత కోసం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సకాలంలో పనులు పూర్తయ్యేలా చూస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రారెడ్డి, శ్రీధర్‌గౌడ్, రవీంద్రరెడ్డి, వలీ, నర్సింహ్మారెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఊరె జగన్ గుప్తకు ఏఎంసి మాజీ చైర్మన్ ఘన నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 22):మాడ్గుల మండల పరిధిలోని కొల్కులపల్లి శివారులో గల పారాబాయిల్డ్ రైస్ మిల్లు యజమాని, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు ఊరె జగన్‌గుప్త 4వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి హాజరై ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు ఊరె లక్ష్మణ్ గుప్త, మాల్ పట్టణంలోని సిరి ఫంక్షన్‌హాల్ అధినేత రామ్మోహన్ గుప్తలతో కలిసి జగన్‌గుప్త చిత్రపటానికి పుష్పంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరె జగన్ గుప్త ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికే కాకుండ పేదల అభ్యున్నతికి వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొందినట్లు కొనియాడారు. జగన్ గుప్త మృతి తీరని లోటని ఈ సందర్భంగా ఏఎంసి మాజీ చైర్మన్ పేర్కొన్నారు.

# ఈసీ శేఖర్ గౌడ్ మామకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

**★ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్**



మంచాల, మేజర్ న్యూస్ (జులై 22) : కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామకు నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఆ పార్టీ నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలుగా పార్టీ ఎదుగుదలకు పనిచేస్తూ, ప్రజల సమస్యలపైన నిరంతరం పోరాటం చేసిన గొప్ప బీసీ నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ మామ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటూ కష్ట సుఖాల్లో తోడున్న నాయకుడన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీనే నమ్మకొని పార్టీ కోసమే పనిచేస్తున్న నాయకుడు శేఖర్ మామ అని అన్నారు. పార్టీ అదిష్టానం గుర్తించి ఈసీ శేఖర్ గౌడ్ మామకు రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవి కేటాయించి గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల నాయకులు నేనావత్ శ్రీనివాస్ నాయక్, సపావట్ రామారావు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కొంకణి మురళి, బండలేమూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కొట్టం సత్యం యాదవ్, నాయకులు లొంగరి యాదగిరి తదితరులు ఉన్నారు.

# వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండాలి



చౌదరిగూడ, మేజర్ న్యూస్ (జులై 22): ప్రస్తుతం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌదరిగూడ మాజీ ఎంపీపీ ఎంపీపీ సన్వల్లి యాదమ్మపెంటయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలు పాడుబడిన ఇల్లల్లో నివాసం ఉండవద్దని, వర్షాలకు మట్టిగోడల ఇల్లు కూలిపోయే ప్రమాదముందన్నారు. విద్యుత్ వైర్లకు దూరంగా ఉండాలని, పిల్లలను విద్యుత్‌స్తంభాల వద్ద ఆడుకోనివ్వవద్దన్నారు. వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లే రైతులు వర్షాకాలంలో బోరుమోటార్లవద్ద జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## నూతన సి.ఐని సత్కరించిన ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 22):మాడ్గుల మండల నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్‌ను సోమవారం లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు నేనావత్ హరిలాల్‌నాయక్, అందుగుల తాజా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నేరాల అధుపు, దొంగతనాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరుతూ సి.ఐ నాగరాజుగౌడ్‌ను వారు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అందుగుల తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, లంబాడహక్కుల పోరాటసమితి జిల్లా కార్యవర్గసభ్యులు జఠావత్ లాలునాయక్, అందుగుల తాజా మాజీ వార్డుసభ్యులు రడంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి : ఎంపీడీఓ బనిసిలాల్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 22) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రత్యేక దృష్టి సారించాలని ఫరూఖ్‌నగర్ ఎంపీడీఓ బనిసిలాల్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండలంలోని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్‌లతో సోమవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల నియంత్రణపై గ్రామ స్థాయిలో స్పష్టమైన అవగాహ న ఉండాలని, వ్యాధులను అరికట్టేందుకు అధికారులు సమన్వంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు, చెత్త తొలగింపు, మురుగు నీరు నిల్వకుండా చూడడంతో పాటు దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం డాక్టర్ స్రవంతి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యమని అన్నారు. కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సరైన నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలోనే సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతాయని, చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఎక్కువగా ఉంటుందన్నారు. ఇండ్లలో, ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈగల వలన వాంతులు, విరోచనాలు అవుతాయని వెంటనే వైద్యులను సంప్రదించాలని అన్నారు. జాగ్రత్తలు పాటించి సీజనల్ వ్యాధులను తరమికొట్టాలని వారు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ జయంత్ రెడ్డి, డాక్టర్ రాఘవేందర్, ఎంపీహెచ్ఈఓ శ్రావణ్‌కుమార్, హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, పీహెచ్ఎన్, ఏఎన్ఎంలు, ఆయా గ్రామాల పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలి

## – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (జులై 22): ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చ ఆదేశాల మేరకు సోమవారం అసెంబ్లీ ఓబీసీ మోర్చ కన్వీనర్ మల్చలం మురళీ ఆద్వర్యంలో షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టి, ఆర్డీఓ వెంకట మాధవరావుకు వినతిపత్రాన్ని అంధజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవర్ధన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కామారెడ్డి ఎన్నికల సభలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే బీసీ డిక్లరేషన్లు అమలు చేస్తామని చెప్పి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నెలలు గడుసున్నా హామీలను నెరవేర్చకపోవడం సరికాదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల ఓట్లు దండుకునేందుకే కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని, నేడు బీసీలను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన అన్నారు. ఇప్పటికైన ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ అమ్దాపురం నరసింహ, బీజేవైఎం రాష్ట్ర కార్యద ర్శి అశోక్, వంశీకృష్ణ, శ్రీనివాస చారీ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు హరి భూషన్ పటేల్, సీనియర్ నాయకులు ఇసునాతి శ్రీనివాస్, శ్యామ్, కాసోజు శివ, బాల్‌రెడ్డి, ఓబీసీ మోర్చ నాయకులు, పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఆర్థిక సాయం



యాచారం మేజర్ న్యూస్ (జులై 22): మండల పరిధిలో నంది వనపర్తి గ్రామానికి చెందిన తెలుగు మల్ల రాములమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. సోమవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి, ప్రాకాడ సానుభూతి తెలిపారు. ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిల కంటి శేఖర్ రెడ్డి అంత్యక్రియలకు 10, వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి, కంబాలపల్లి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిరుడు ముదిరాజ్ కుటుంబ సభ్యులను అభినందించిన శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామిగౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 22) : నిరుడు విఠలయ్య ముదిరాజ్ ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా కిస్మత్‌పూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు స్టేషనరీ సామాగ్రి షూస్ త దితర వస్తువులను పంపిణీ చేశారు. నిరుడు విఠలయ్య కుమారుడు నిరుడు పోచయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ శేఖర్ ముదిరాజుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మెన్ స్వామి గౌడ్‌ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రతినిధి లంకల సంగారెడ్డి, సర్పంచ్ సదానంద్, కో ఆప్షన్ సభ్యుడు జగదీష్, గ్రామపెద్దలు శ్రీరాములు, దశరథ్, స్వామి, విఠలయ్య, నర్సింహ్మా, రాజుతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు నిరుడు కుటుంబ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# శివసత్తుల పూనకాలు...పోతరాజుల విన్యాసాలు

## శ్రీరామ కాలనీలో వైభవంగా బోనాల ఉత్సవాలు





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 22):ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి శ్రీరామ కాలనీలో ఆదివారం బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి.శివసత్తుల పూనకాలు,పోతరాజుల విన్యాసాలతో పోచమ్మ,దుర్గమ్మ,ముత్యాలమ్మ ఆలయాలలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు.కాలినిలోని యువకులు డీజే ఆటపాటలు, డప్పు చప్పులతో అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహించారు.కాలనీలోని భక్తులు అమ్మవార్లను దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు.

### బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యునిగా నర్సింగ్ రావు



మొయినాబాద్ మేజర్ న్యూస్ : బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా అజిత్ నగర్ నర్సింగ్ రావును నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు మండల పరిధిలోని అజిత్ నగర్ గ్రామానికి చెందిన అంతం గారి నర్సింగ్ రావును బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం నియమించారు ఈ సందర్భంగా హిమాయత్ నగర్ బిజెపి పార్టీ కార్యాలయంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నర్సింగ్ రావు కు నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ మోర్చాభివృద్ధి కోసం కష్టపడి పని చేయాలని అన్నారు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కష్టపడి పనిచేయాలని అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అజిత్ నగర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్టానం నమ్మకంతో ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల ప్రకాష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ చనువల్లి ప్రభాకర్ రెడ్డి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్ కిసాన్ మోర్చా నాయకులు మొర నరసింహారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత మాది సర్పంచ్ రాజు నాయక్



యాచారం మేజర్ న్యూస్ ( జులై 22): మండల పరిధిలో నంది వనపర్తి గ్రామానికి చెందిన తెలుగు మల్ల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి తెలిపారు. ఆమె భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియలకు మాజీ సర్పంచ్ వర్త్యవత్ రాజు నాయక్ 10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఆ కుటుంబాన్ని ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలి

### యాచారం ఆర్ఐ రామకృష్ణకు వినతిపత్రం అందజేత



యాచారం మేజర్ న్యూస్ ( జులై 22): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాజీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా డిమాండ్ చేశారు. సోమవారం ఓ బి సి మో ర్చ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఓ బి సి మోర్చా మండల అధ్యక్షుడు పల్లపు నరేష్ ఆధ్వర్యంలో యాచారం తహసిల్దార్ కార్యాలయం లో బీసీల సమస్యలను పరిష్కరించాలని ఆర్ఐ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ...

శాసనసభ ఎన్నికల్లో కామారెడ్డి బహిరంగ సభలో బీసీలకు డిక్లరేషన్ అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ డిక్లరేషన్, బిసి కార్పొరేషన్ చేసి వెనుకబడిన కులాలకు బీసీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సుమారు 7 నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆయన ఎత్తేవ చేశారు. ఇప్పటికైనా ప్రజా సమస్యల పైన దృష్టి సారించాలని సూచించారు.ఈకార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ , బిజెపి సీనియర్ నాయకులు నాగిని యాదయ్య , గొల్ల పల్లి జంగయ్య గౌడ్, గోగికర్ రమేష్ , ముంత జంగయ్య , గొల్ల పల్లి శ్రీధర్ , విజయ్ కుమార్ , పగడాల శ్రీశైలం , పుప్పాల శాంతి కుమార్, నడుకుడి కృష్ణ , పత్తి రాజు, బొడ్డు బాష , గంగల శ్రీశైలం ,మేకం ఐలేష్ ,సంతోష్ గుప్త , బీజేవైఎం మండల నాయకులు నాగరాజు , సంగేమ్ శ్రీనాథ్ , బన్నే శివమోడీ , సాయి కుమార్ , పార సంజీవ్ ,పల్లపు రవిచందర్, డెరంగుల యోగిశ్వర్ తదితరులు పాల్గొన్నారు